మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## రాష్ట్ర చిహ్నంలో కాకతీయ, చార్మినార్‌ను తొలగించవద్దు

### -మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, మే 29, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో ఉన్నటువంటి కాకతీయ తోరణం, చార్మినార్ చిహ్నాలను తొలగించాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమవేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అధికారిక గతంలో కాకతీయ, చార్మినార్ లాంటి మహా కట్టడాల అద్భుతాలను కీర్తిస్తూ, అధికారిక చిహ్నంలో వాటి గుర్తులను తొలగించాలనే ఆలోచన మూర్ఖత్వంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర చిహ్నంలో నుంచి కాకతీయ తోరణం, చార్మినార్ చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఇప్పుడున్న రాష్ట్ర చిహ్నంలోనే మరికొన్ని చిహ్నాలను చేర్చితే అభ్యంతరం ఉందని ప్రభుత్వానికి శశిధర్‌రెడ్డి సూచించారు.



## విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదు

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



జీలుగు విత్తనాల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే29 ప్రభాతవార్త:**
ఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పీఏసీఎస్ కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను, సీడ్ అండ్ ఫర్టిలైజర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లడుతూ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 3,73,509 ఎకరాల్లో పంటలు సాగవు అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనిలో ముఖ్యంగా వరి పంట 3,27,113 ఎకరాల్లో, ప్రతి 40,619 ఎకరాల్లో, మొక్కజొన్న 2,820 ఎకరాల్లో, కంది 1,125 ఎకరాల్లో, ఇతర పంటలు 1,832 ఎకరాల్లో సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలో స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలన్నారు. రైతులు డీఏపీ వాడాలని, నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు. అనంతరం డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవ వారం వరకు సమయం ఉందని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6,400 క్వింటాళ్లు అవసరమని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని, దీనికి ఇప్పటి వరకు 4,462.73 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగిందన్నారు. మిగిలిన 1,937.3 క్వింటాళ్ల విత్తనాలు కూడా వారం రోజుల్లో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## కౌటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ రాహుల్ రాజ్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్



హాజరైన కౌంటింగ్ సిబ్బంది

**సంగారెడ్డి బ్యూరో, మే299 ప్రభాతవార్త :**
కౌటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలను పాటిస్తూ కౌంటింగ్ సిబ్బందికి పనిచేయాలన్నారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నమోదు చేస్తూ ఎన్నికల సం ఘం నియమాలను తుచ తప్పకుండా పాటించాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ క్యాక్రమం నిర్వహించారు. కౌంటింగ్ వద్ద ఓట్ల లెక్కింపునే డెమో ఊపంలో సిబ్బందికి చూపించారు. మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**క్రీడలతో శారీరక, మానసిక ధృడత్వం...**

మెదక్ పట్టణంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జిల్లా యుజవన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే 1న ప్రారంభమై మే 31వ తేదీన ముగియనున్న సమ్మర్ ఫుట్‌బాల్ అండ్ అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిబిరాన్ని క్యాంపును కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ క్రీడను ప్రారంభిస్తూ క్రీడాకారిణిలను పరిచయడం చేసుకుంటూ పలు సూచనలు చేశారు. ఫుట్‌బాల్ క్రీడలో మెదక్ జిల్లాలోని వివిధ మండలాల నుండి తెలంగాణ రెసిడెన్సియల్ బాలికల పాఠశాలల 40 మంది విద్యార్థినిలకు ఉచిత భోజన సవతి సౌకర్యంతో పాటు జాతీయ క్రీడాకారిణి భాగ్యమ్మతో ఫుట్‌బాల్ క్రీడలో 30 రోజుల పాటు తర్ఫీదు అందిస్తున్నామని తెలిపారు. తమకు ఇష్టమైన క్రీడలల్లో తర్ఫీదు తీసుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా గర్వించదగ్గ క్రీడాకారులుగా పేరు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహాశీల్దార్ శ్రీనివాస్, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత క్రీడాకారిణిలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం కలెక్టర్ తనిఖీ



ఝరాసంగంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర వల్లూరు క్రాంతి

**ఝరాసంగం, మే 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం పరిశీలించారు. కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన జొన్నల తేమను కలెక్టర్ పరిశీలించి తూకాన్ని సైతం పరిశీలించారు. ఈ నెల 31వ తారీఖు లోపు రైతులు పండించిన ప్రతి జొన్నల గింజలను కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.

**-కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్...**

మండల కేంద్రమైన ఝరాసంగంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యే లోగా విద్యార్థుల ఏకరూప దుస్తువుల కట్టు పనులు పూర్తయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్మంలో డిఎం శ్రీదేవి, జహీరాబాద్ ఆర్‌డిఓ ఎస్ రాజు, ఝరాసంగం తహసీల్దార్ సంజీవరావు, మంల వ్యవసాయ అధికారి వెంకటేశం, ఆర్ఐ రామారావు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి నిసార తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాణిక్ ప్రభు జాతర బోనాల ఊరేగింపు



బోనాల ఊరేగింపు దృశ్యం

**పెద్దశంకరంపేట, మే29 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామంలో మాణిక్ ప్రభు జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహిళలు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా గ్రామ పరిధిలోని ఆలయాల చుట్టూ బాజా భజంత్రీలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమలో తాజా మాజీ సర్పంచి బోయిని కవితా రమేష్, మాజీ ఎంపీటీసీ ఆకలు స్వప్న శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచి కురుమ పోచయ్య, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రద్దీగా మారుతున్న తహసీల్దార్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**కంగ్టి, మే 29 ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని రిజిష్టర్ కార్యాలయం రోజు రోజు రద్దిగా మారుతుంది. పట్టాదారు యాజమానులు స్లాట్ బుక్ చేసుకోవడంలో తిరిగి ఛార్జిలు పెరుగుతున్నాయని రిజిష్టేషన్‌కు బారులు తీరుతున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ధరణి యాప్ తెచ్చి ఎకరానికి సుమారు రూ.15వేల నుంచి 20 వేల వరకు పెంచివేశారని ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అపోహలతో భూ యాజమాన్యాలు తమ పేరు ఉన్న భూమిని వారి సంతానాన్ని అలాగే గతంలో పెండింగ్‌లో ఉన్న వాటికి ఇద్దరు సమరాజ్యంతో వారు చేసుకుంటున్నారని తెలిపారు. బుధవారం రోజున 20 రిజిస్ట్రేషన్లు అయ్యాయని తహశీల్దార్ అన్నారు. ఈ ధరలు పెరిగే విషయంలో తహశీల్దాం ిష్ణుసాగరన్‌ను వివరణ కొరగా ఛార్జిల పెరుగుతున్న ధరలపై మాకు ఎలాంటి ఆదేశాలు రాలేవని అన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లు సీజ్

**బెజ్జంకి, మే 29, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చీలాపూర్‌పల్లి గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రి సమయంలో మూడు టిప్పర్లు జెసిబి సహాయంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు బెజ్జంకి పోలీసుల సహాయంతో దాడి నిర్వహించి మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లను జెసిబిని సీజ్ చేశారు. అలాగే మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుంచి రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బెజ్జంకి పోలీసుఎలు పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## శిఖం భూములను కాపాడాలంటు ఆర్డీవోకు వినతి

**నర్సాపూర్ మే, 29. ప్రభాతవార్త :**
గ్రామంలోని చెరువు శిఖం భూములను కాపాడాలంటు నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోయిని కృష్ణ, కోళ్ళ నర్సింలు ల అధ్వర్యంలో గ్రామస్తులు కలిసి బుదవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. అదేవిదంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో ,ఇరిగేషన్ కార్యాలయంలో సైతం వినతి పత్రాలు సమర్పించారు. ఈ మేరకు గొల్లపల్లి గ్రామంలోని చెరువు శిఖం భూములను కొందరు ఆక్రమిస్తు శిఖం భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారువినతి పత్రంలో పేరొన్నారు. శిఖం భూములను కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్న వారి పై కఠిన చర్చలు తీసుకోని చెరువు శిఖం భూములను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచ్ బోయిని కృష్ణ, కోళ్ళ నర్సింలు లతో పాటు గ్రామస్తులు నర్సింలు, రాజు, మల్లేషం,నర్సింలు, కిషన్, మల్లయ్య, రాజు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ అదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి : కలెక్టర్లు

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, మే 29, ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు నూతన విద్యా సంవత్సరం ఆరంభం లోగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొచ్చన్‌పల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులు పూర్తయ్యేలా అధికారులు తరుచూ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

**-మిన్పూర్‌లో కొనుగోలు కేంద్రం పరిశీలిన...**

మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్ నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తరలింపుకు లారీల అవసరాన్ని తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. రైతులు అధైర్య పడవద్దన, పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామి చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రామేష్ గుప్తా, పిఆర్ ఏఈ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ మండలంలో..**

**జహీరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి నిర్వహించే బాటి బాట కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం జహీరాబాద్ డివిజన్‌లోని హుగ్గెల్లి, పస్తాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లలను



అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రయివేటుకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు విద్యను అందుకునేందుకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణులు అయి పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన వారే ఉపాధ్యాయులుగా విద్యా బోధన చేస్తారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ చిన్నారులను చదివిస్తే ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దస్తువులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ప్రభుత్వం ఉచితంగా అందుస్తుందని గుర్తు చేశారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా చేపట్టిన మరమ్మత్తు పనులను విద్యా సంవత్సరం ఆరంభం నాటికి పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు.పాఠశాలల ఆవరణలో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని సూచించారు. జహీరాబాద్, ఝరాసంగంలో మెప్మా ఆధ్వర్యంలోడిఆర్ఆర్‌డిఏ ఆధ్వర్యంలో చేపట్టన మహిళా శక్తి కుట్టు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజు, తహసీల్దార్ రవీందర్, ఏఈ పిఆర్ కోటేశ్వర్‌రావు, ఎంఈఓ బస్వరాజన, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



పస్తాపూర్ పాఠశాలను సందర్శిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

### నీమ్స్ భూసేకరణపై కలెక్టర్ సమీక్ష

ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల్లో ఏర్పాటు అవుతున్న నీమ్స్ ప్రాజెక్టు భూసేకరణపై బుదవారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించార. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు చేపట్టి భూమి ఎంత, ఇంకా సేకరించాల్సిన భూమి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీమ్స్ ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ది పనుల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఆర్‌డిఓ ఎస్ రాజు,నీమ్స్ డిప్యూటీ కలెక్టర్లు,తహసీల్దార్ పాల్గొన్నారు.

**-కుట్టు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్...**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు ఏక రూప దస్తువులు అందించేందుకు కట్టు పనులు నిర్వహిస్తున్న కట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుదవారం పరిశీలించారు. కేంద్రంలో యూనిఫాం కుడుతున్న తీరును పరిశీలించి బట్టలను నాణ్యతగా కుట్టాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రంలో ఆర్‌డిఓ రాజు, ఎంఈఓ బస్వరాజ్ పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

**ఝరాసంగం, మే 29, ప్రభాతవార్త:** ఖరీఫ్ పంటల సాగుకు రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశం అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమాల్‌పల్లి, గినియార్‌పల్లి, సంగం (కె), చిల్కేపల్లి, జునేగావ్ గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన దుకాణాల్లోనే రైతులు విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేయాలని, లూజ్ ప్యాకెట్లలో విత్తనాలు తీసుకోవద్దన్నారు. దుకాణ దారుడి వద్ద విధిగా రశీదును అందుకోవాలని, పంట దిగబడి వచ్చే వరకు విత్తనాల కనుగోలు రశీదును తమ వద్ద అంటిపెట్టుకోవాలన్నారు. ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విత్తనాలు తీసుకోవద్దన్నారు. మండలం కొనసాగుతున్న విత్తనాల దుకాణాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. దుకాణాల డీలర్లకు అధికారులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుకుమార్, హరికృష్ణ, జ్ఞానం, రేణుక, భారతి, రైతులు దానప్ప, కర్ణాకర్, అంజయ్య, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో అడ్మిషన్‌లు చేపట్టాలి



ఇంటర్ అడ్మిషన్‌ల కొరకు కళాశాల వద్ద నీరిక్షిస్తున్న విద్యార్థులు

**జహీరాబాద్(కోహీర్). మే 29, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్‌లు ప్రారంభించాలని పట్టణ వాసులతో పాటు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నూతన విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు గత వారం రోజుల క్రితం ఆన్‌లైన్‌లో అడ్మిషన్‌ల కొరకు ప్రకటన చేసినా ఇంత వరకు కళాశాల ప్రిన్సిపాల కాని, సిబ్బంది కాని కళాశాలకు రావకపోవడం ఏమిటన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అడ్మిషన్‌లు పొందేందుకు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి విద్యార్థులు కళాశాలకు చేరుకోగా కళాశాల గేటుకు తాళం వేసి ఉండటం, గేటు ఎంతకూ తెరుచుకోకపోవడంతో విద్యార్థులు నిరాశతో ఇండ్లకు వెనుదిరిగిపోతున్నారని కోహీర్ ఎంపిటిసి సభ్యులు అబ్దుల్ హన్నాన్ జావిద్ విచారం వ్యక్తం చేశారు. కళాశాలలో తెలుగుతో పాటు ఉర్దూ మీడియంలో విద్యా బోధన సాగుతోందని సంబంధత అధికారులు వెంటనే స్పందించి కశాళాలల అడ్మిషన్లు ప్రారంభం అయ్యేలా చూడాలని అబ్దుల్ హన్నాన్ జావిద్ డిమాండ్ చేశారు.

## సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి సస్పెన్షన్

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి డి.శివప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారి చేసింది.జిల్లా వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు సదరు మహిళ ఉద్యోగి అప్పటి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వ్యవసాయ కమిషనర్‌కు తెలియజేయడంతో బుధవారం విధుల నుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారి చేశారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో రుద్రాబిషేకం,లక్షతమలపాకుల అర్చన

**-హాజరైన శ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి**

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ నాయకులు**

**నర్సాపూర్ (శివ్వంపేట)మే, 29. ప్రభాతవార్త :**
శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామ పరిధిలోని గల ప్రాంతంలో కొలువైన శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో బుదవారం శ్రీశ్రీశ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి ఆదేశానుసారం తో చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త ప్రధాన పూజారి ఆంజనేయ శర్మ అధ్వర్యంలో లోకకళ్యాణార్థం శ్రీసహకార ఆంజనేయస్వామికి రుద్రాబిసేకం, లక్షతమలపాకులతో అర్చన.కుంకుమార్చనల వంటి కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు, శ్రీశ్రీశ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి పర్యవేక్షణలోఆలయ ధర్మకర్త ప్రధాన పూజారి ఆంజనేయ శర్మ వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్యన నియమ నిష్టలతో, భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరైన శ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ లోక కళ్యాణార్థమై ఈ ఆలయంలో రుద్రాబిసేకం, లక్షతమలపాకులతో అర్చన, కుంకుమార్చనలు కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు హోమం వంటి పూజాకార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈమేరకు ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవన్చుకొని దైవ చింతన కలిగి భక్తి బావంతో మెలగాలన్నారు.బగవంతుడిని ప్రార్థించడ వలన సకల శుబాలు కలుగుతాయని ఆభగవంతుడిని పూజించాలని ఆయన ఉధ్బోదించారు. ఈ మేరకుఈ లోకంలో ప్రజలు సుబిక్షంగా ఉండాలని చీకుచింతలు లేకుండా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడు చల్లంగా చూడాలని శ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి ప్రార్థించారు.ఈ మేరకు చాకరి మెట్లలోని శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు, జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా హాజరైన భక్తులు ప్రజలుఈ అన్నదాన కార్యక్రమంలోపాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బాగంగా శ్రీశ్రీశ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి భక్తులకు ప్రవచనాలు వినిపించారు.

**ప్రత్యేకపూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి**

శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్ల అడవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో బుదవారం శ్రీశ్రీశ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి ఆదేశానుసారం తో లోక కళ్యాణార్థమై నిర్వహించిన ఈ



.చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

ఆలయంలో జరిగిన రుద్రాబిసేకం, లక్షతమలపాకులతో అర్చన లు హోమం వంటి కార్యక్రమాలలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్లొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ప్రజలు సుబిక్షంగా ఉండాలని చీకుచింతలు లేకుండా ప్రజలు సుఖ సంతొషాలతో, ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆ భగవంతుడిని ప్రార్థించారు.

**చాకరి మెట్ల లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్ల అడవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో బుదవారం శ్రీశ్రీశ్రీ జగద్గురు ఫీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి ఆదేశానుసారం తో లోక కళ్యాణార్థమై నిర్వహించిన ఈ ఆలయంలో జరిగిన రుద్రాబిషేకం, లక్షతమలపాకులతో అర్చనలు హోమం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుల మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిహన్మంత్‌రావు,మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్‌నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు పాల్లొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటీసి శ్రీనివాస్‌గుప్త,మాజీ ఎంపిపి లలితనర్సింగ్‌నాయక్, శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేషం, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్,రుస్తుంపేట ఎంపిటిసీ అశోక్, శ్రీనివాస్‌రెడ్డి ప్రముఖ సంఘ సేవకులు అవార్డు గ్రహీత గంగాధర్,మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, మోహన్‌దాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ విచారణ



బొక్కస్‌గాం జొన్నల కొనుగోలు కేంద్రంలో విచారణ నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

**సిర్గాపూర్, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొక్కస్‌గాంలో జొన్నల కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ మాధురి విచారణ నిర్వహించారు. గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో రైతులు పండించిన జొన్న పంటలను కొనుగోలు చేస్తున్నారు. సొసైటీ ఇబ్బంది కొనుగోలులో అవకతవకలకు పాల్పడుతున్నారని రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ మాధురి, మార్క్‌ఫెడ్ డీఎం శ్రీదేవితో కలసి విచారణ నిర్వహించారు. కొందరు రైతులు తమ ఇంటి వద్దనే జొన్నలకు తూకం వేయాలని కోరినా అందుకు సొసైటీ సిబ్బంది కాదనడంతోనే రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సొసైటీ చైర్మన్ డిసిసిబీ డైరెక్టర్ గుండు వెంకట్‌రాములు విచారణలో పేర్కొన్నారన్నారు. కొనుగోలు కేంద్రం ద్వార 63 వుల బస్తాల జొన్నలు కొనుగోలు చేశామని, ఇంకా 12వేల బస్తాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని చైర్మన్ తెలిపారన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలను ఉత్తమ సొసైటీగా ఎంపిక చేయాలని అక్కడే ఉన్న డీసీఓ చిన్నారావుకు అదనపు కలెక్టర్ మాధురి సూచించారు.

**-కొనుగోలును వేగవంతం చేయాలి...**

జొన్నల కొనుగోలును వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మాధురి నిర్వహకులకు సూచించారు. మండల పరిధిలోని బొక్కస్‌గాంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులతో పలు విషయాలపై ఆరా తీశారు. కొనుగోలును వేగవంతం చేయాలని సీఈఓ సతీష్‌కు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుండు వెంకటరాములు, ఏఈఓలు శివశకుమర్, శ్వేత, రైతులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదిరింపులు

## -చంపుతామంటూ ఫోన్ కాల్స్

**హైదరాబాద్, మే29, ప్రభాతవార్త :** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చాయి. తనను చంపుతామంటూ వరుసగా బెదిరింపు ఫోన్ కాల్స్ రావడంతో అప్రమత్తమైన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా, కాల్‌లిస్టును స్క్రీన్ షాట్ తీసి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పంచుకున్నారు. బెదిరింపులకు పాల్పడిన వారి నెంబర్లు ఫిర్యాదులో భాగంగా పోలీసులకు అందించినట్లు తెలిపారు. అంతే కాకుండా ఆయన చేసిన ఈ పోస్ట్‌కు దేశ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షా, తెలంగాణ డిజిపి, హైదరాబాద్ సిటీ పోలీస్, తెలంగాణ సిఎంఓ, కేంద్ర మంత్రిత్వ శాఖ, పిఎంఓ ఇండియాలను ట్యాగ్ చేశారు. తనకు ఇటువంటి ఫోన్ బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదన్న రాజాసింగ్, తన జాగ్రత్తలో తాను ఉంటానని పేర్కొన్నారు.




గతంలో ఇటువంటి బెదిరింపులపై ఫిర్యాదు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని, అయినా గానీ పోలీసు శాఖకు భాధ్యతగల పౌరుడిగా సమాచారాన్ని తెలియజేస్తున్నట్లు రాజాసింగ్ చెప్పారు.

# బాలసాహిత్య వికాసంతో బాలలకు ఉజ్వల భవిష్యత్తు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 29 ప్రభాతవార్త :** ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలసాహిత్యం ఇతోధికంగా దోహదపడుతుందన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి బాలసాహిత్య వికాసంతో బాలలకు ఉజ్వల భవిషత్తు ఏర్పడుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన బుధవారం ఉదయం ప్రారంభమైన రెండురోజుల కోడుమూరు శాంతమ్మ స్మారక బాలసాహిత్య సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాంతా-వసంతా ట్రస్టు అధ్యక్షుడు డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి నేడు ప్రవాహంలా కళ్లముందున్న మాధ్యమాల నుండి బాలల దృష్టిని మానవ ధర్మాలు, సత్ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాలపట్ల అభిమానం, సన్మార్గంలో మళ్లించడానికి ఇలాంటి సమ్మేళనాలు ఎంతగానో తోడ్పడుతాయని, ఇందుకు తమవంతు పూర్తి సహాయసహకారాలుంటాయని హామీనిచ్చారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసంలో ఈ రెండురోజుల సమ్మేళనంలో తెలుగురాష్ట్రాల నుండి రెండువందలమంది తెలుగు ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్తలు, రచయితలు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. అధ్యక్షోపన్యాసంలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి బాలలకు కథ, కవిత వంటి పలుఅంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులను అందిస్తూ రచనాభిరుచి వైపు మళ్లిస్తున్నామని, ఈ సమ్మేళనాలు ఉభయ తెలుగురాష్ట్రాలతోపాటు ఈ రాష్ట్రాల వెలుపల నుండి కూడా రచయితలు, ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు. మొదటిరోజంతా జరిగిన సమ్మేళనంలో బడిలో తెలుగుభాష, బాలసాహ్యిం-పత్రికలు, బాలసాహిత్య ప్రమాణాలు తదితర అంశాలపై సదస్సులు, చర్చాగోష్టులు ఎంతో అర్థవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా పరిషత్తు బాలల కోసం ప్రచురించిన భాషాసాహిత్య వైభవం, ఆరోగ్యం-విజ్ఞానం, 5 సంపుటాల పిల్లల కథలులను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.

# సిటీలో " సిఎన్‌జీ " కొరత ..!

- -బంకుల వద్ద ఆటోలు, కార్లు బారులు
- -ప్రతి కిలోకు రూ.10 అదనంగా వసూలు
- -కొలతల్లోనూ మోసం చేస్తున్న యజమానులు
- -చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న తూనికలు,కొలతలశాఖ

**హైదరాబాద్, మే 29,ప్రభాతవార్త:**
మహానగరంలో సిఎన్జీ దోపిడీ తారాస్థాయికి చేరింది.పెట్రోల్,డీజీల్ ధరలను సాకుగా చేసుకుని సీఎన్జీ బంకులు అడ్డగోలు దోపిడీకి తెరలేపాయి. కొరత తీవ్రంగా ఉందంటూ వినియోయోగదారుల జేబులు లూటీ చేస్తున్నారు. ఒక కిలో సీఎన్జీపైన రూ.10అదనంగా దండుకుంటున్నారు. దీంతో ఆటోవాలాలే తీవ్రంగా నష్టపోతున్నారు. అక్రమ వసూళ్లపై నిలదీసే వినియోగదారులకు కొరత ఉంది..స్టాక్ లేదంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో వినియోగదారులు తప్పనిసరిగా అదనంగా చెల్లించుకోవాల్సి వస్తోంది. నగరంలో గత కొంతకాలంగా ఈఅక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గ్రేటర్‌లో సుమారు 50కిసొగా కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) బంకులు ఉన్నాయి. ఒక్కోబంకు ద్వారా 6వేల కిలోల వరకు విక్రయించే సామర్థ్యం ఉంది. కానీ డిమాండ్‌కు తగినంత అదు బాటులో లేకపోవడంతో 3వేల నుంచి 4వేల వరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో కిలో సీఎన్జీ రూ.90.50 చొప్పున లభిస్తోంది.



కానీ బంకుల నిర్వాహకులు దీనికి మరో రూ.10అదనంగా వసూలు చేస్తున్నారు. నగరంలోని నాగోల్, లక్డీకపూల్,సికింద్రాబాద్, బోయిన్ పల్లి, మియాపూర్,అల్వాల్, ఉప్పర్‌పల్లి తదితర ప్రాంతాల్లో సీఎన్‌జీ బంకుల్లో అదనపు వసూళ్ల పర్వం కొనసాగుతుందని పలువురు ఆటోవాలాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లో ప్రస్తుతం 1.40 లక్షల ఆటో రిక్షాలు ఉన్నాయి. వీటిలో 80వేలకు పైగా సీఎన్‌జీపైనే ఆధారపడి తిరుగుతున్నాయి. మరోవైపు సుమారు 2లక్షలకు పైగా కార్లు సీఎన్‌జీ వినియోగిస్తున్నాయి. డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా లేకపోవడం వల్ల బంకుల వద్ద రాత్రింబవళ్లు రద్దీ కనిపిస్తుంది. బంకుల నిర్వాహకులకు ఈడిమండ్ఒక అవకాశంగా మారింది. దీంతో అక్రమార్జనకు తెరలేపారు. సాధారణంగా ఒక ఆటో సిఎన్జీకిట్‌కు 4కిలోల సామర్థ్యం మాత్రమే ఉంటుంది. సిఎన్‌జీ నింపుకునన ప్రతిసారి రూ.40చొప్పున అదనంగా చెల్లించాల్సి వస్తుందని ఆటోడ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకకార్లలోని ట్యాంకర్ల సామర్థ్యం 10కిలోల వరకు ఉంటుంది. కానీ 8కిలోలే నింపుతారు.

### కొలతల్లోనూ మోసాలు..

మరోవైపు సీఎన్‌జి కొలతల్లోనూ మోసాలు ఉన్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఒకకిలో సిఎన్‌జీ కొనుగోలు చేస్తే 850గ్రాములవరకే లభిస్తుందని పేర్కొంటున్నారు. ఆటోడ్రైవర్లు 4కిలోల సిఎన్‌జీని కొనుగోలు చేస్తే 300గ్రాములకుపైగా తడగ్గిస్తున్నారు. సాధారణంగా పెట్రోల్, డీజీల్ బంకుల్లో తూకాల్లో మోసాలు ఉన్నట్లుగానే సిఎన్‌జీ బంకుల్లోనూ మోసాలు ఉన్నట్లు ఆటో సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

### అరకొర సరఫరా..

గ్రేటర్‌లో డిమాండ్‌కు తగిన బంకులు,సిఎన్‌జీ సరఫరా లేక తీవ్రమైన కొరత నెలకొంటుంది. శామీర్‌పేట్‌లో మదర్‌స్టేషన్‌ను నిర్మించి అందుబాటులోకి తెచ్చినప్పటికీ గ్రిడ్ నుంచి గ్యాస్ కొరత ఫలితంగా స్టేషన్‌కు డిమాండ్‌కు తగ్గ సరఫరా లేదు. వాస్తవంగా హైదరాబాద్ నగరంలో ప్రజారవాణాకు వినియోగించే 85వేల ఆటోలు,7500 బస్సులు, 2లక్షలకార్లు,క్యాబ్‌లు, బ్యాక్సీలు కలిపి రోజుకు సగటున 8లక్షలకిలోల సీఎన్జీ అవసరమని అంచనా.కానీ డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

# జూన్ 10లోగా పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

**-స్కూల్ ప్రారంభరోజే బుక్స్, యూనిఫాం అందించేలా చర్యలు తీసుకోవాలి**

**-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

**హైదరాబాద్, మే 29,ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు తెచ్చేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన డ్రింకింగ్ వాటర్, మైనర్ రిపేర్స్, టాయిలెట్స్, విద్యుదీకరణ, బాలికల కోసం కొత్తగా టాయిలెట్స్ ఏర్పాటు పనుల పురోగతి, బడిబాట టెస్టుబుక్స్, నోట్‌బుక్స్ యూనిఫాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన పనులు జూన్ 10లోగా పూర్తి చేయాలని అదేశించారు. అలాగే జూన్ 7, జూన్ 10వరకు ఎన్నిపూర్తవుతాయో ప్రణాళిక రూపొందించుకుని పనులు యుద్ద ప్రాతిపధక పూర్తి చేయాలన్నారు. అలాగే జూన్ 3నుంచి పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆరు సంవత్సరాల నుంచి పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో ఎన్రోల్ అయ్యేటట్లు చూడాలని డ్రాప్‌అవుట్ లేకుంటే తగు చర్యలు చేపట్టాలని సిడిపివోలను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి అందంగా తీర్చి దిద్దాలని, అదేరోజు టెక్స్‌బుక్, నోట్‌బుక్స్,యూనిఫాంల పంపిణీ జరగాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేంత్ కేశవ్, కదివరన్ పొలాని, డిఈవో రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంట్ జెనెటిక్ వనరుల వినియోగమే ప్రధాన లక్ష్యం

**-ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం**



**అత్తాపూర్ మే29,ప్రభాతవార్త :**
భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి పరిధిలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ బుధవారం రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.క్రాప్ ఇంప్రూమెంట్ కార్యక్రమాలలో ప్లాంట్ జెనెటిక్ వనరుల వినియోగం ప్రధాన లక్ష్యంగా ఈ అవగాహన ఒప్పందం కుదిరింది.అలాగే పరిశోధన,విద్యా కార్యక్రమాలలోనూ ఇరు సంస్థలు కలిసి పని చేయాలని నిర్ణయించారు.దీనివల్ల పిజి,పిహెచ్‌డి విద్యార్థులకు పరిశోధనలో ఎంతో ఉపయోగం ఉండనుంది.అలాగే ఇరు సంస్థ శాస్త్రవేత్తలు కలిసి పరిశోధనలు చేయడానికి ఇది దోహదం చేయనుంది.రాజేంద్రనగర్‌లోని ఎన్‌బిపిజిఆర్‌లో సంస్థ డైరెక్టర్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్,వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి,ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ అనిత,డాక్టర్ జమునారాణి,ఎన్‌బిపిజిఆర్ సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ వి.సిలియా చలం,డాక్టర్ అనిత,కోడూరు,తదితరులు పాల్గొన్నారు.

# 'గుట్టు' చప్పుడు కాకుండా 'గుట్కా' విక్రయాలు

**-నిషేధం విధించినా సులువైన విక్రయం**

**-పోలీసుల తనిఖీలు విస్తృతం**

**హైదరాబాద్, మే29, ప్రభాతవార్త:**
యువతపై చెడు ప్రభావం చూపుతున్న డ్రగ్స్, గంజాయిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపినా గానీ గుట్కా విషయంలో విధించిన నిబంధనలు గడియల్లేని తలుపుల్లా తయారయ్యాయి. గుట్కా, పాన్ మసాలాలపై ఈ నెల 24 నుంచి ఏడాది పాటు నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీపై తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో కొందరు యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. గుట్కా, పాన్ మసాలాలను నిషేధించడంతో గుట్కా స్మగ్లర్లు తెలివి మీరి వ్యవహరిస్తున్నారు. ఈ నిషేధం వారికి అడ్డుకట్ట వేయలేదని నిరూపిస్తూ అక్రమంగా విక్రయాలు చేస్తున్నారు. పొగాకును జరదాతో కలిపితే వచ్చేదే గుట్కా అని తెలుసుకున్న వ్యసనపరులు ఒక పక్కా, అక్రమంగా పక్క రాష్ట్రాల నుంచి గుట్కా రవాణా చేసి నగరంలో వివిధ దుకాణాలకు హోల్ సేల్‌గా విక్రయిస్తున్న స్మగ్లర్లు మరోపక్కా గుట్కా నిషేదానికి సమస్యగా మారారు. పలు ప్రాంతాల్లో పొగాకుని విడిగానూ, జరదాను విడిగానూ కొన్న అక్రమార్కులు ఆ రెంటినీ కలిపి వాడుతుండడంతో ప్రభుత్వం విధించిన నిషేధం పలు చోట్ల అర్థరహితంగా మారింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు పలు దుకాణాల్లో దాడులు నిర్వహించారు.

### షాద్‌నగర్ దుకాణంలో దాడులు :

ఇటీవలె షాద్ నగర్ ప్రాంతంలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించిన ఎస్‌ఓటీ పోలీసులు భారీగా నిషేధిత గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా విక్రయం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అకస్మాత్తుగా తనిఖీలు చేశారు. సీజ్ చేసిన గాట్కా విలువ రూ.50వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వారంలో జరిపిన తనిఖీలలో రూ.2లక్షల విలువైన గుట్కా లభ్యమవడంతో అప్రమత్తమైన ఎస్‌ఓటీ పోలీసు



లు, పాన్ దుకాణాలపై తనిఖీలు విస్తృతం చేశారు. గతంలో గుట్కా నిషేదంపై సవాల్ చేస్తూ పలువురు హైకోర్టులో వందకు పైగా పిటీషన్లు దాఖలు చేసిన సందర్భంలో, కరోనా లాక్‌డౌన్ సమయం కావడంతో గుట్కా నిషేధ పిటీషన్లను న్యాయస్థానం కొట్టివేసింది.

### పక్కరాష్ట్రాల నుంచి తెలంగాణకు :

ఒక్క హైదరాబాద్‌లోనే రూ.400కోట్ల వ్యాపారం ఉన్న గుట్కా దందాపై నిషేధం విధించినప్పటికీ అడ్డదారుల్లో సరఫరా చేసేందుకు వ్యాపారులు ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. తెలంగాణలో గుట్కాపై నిషేధం ఉన్నా గానీ పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలలో గుట్కా వ్యాపారం జరుగుతుండడంతో, దానిని ఆసరాగా తీసుకున్న గుట్కా ముఠా సరిహద్దుల నుంచి అక్రమ మార్గాల గుండా గుట్కాను యథేచ్ఛగా తరలిస్తోంది. ప్రధానంగా ఔరంగాబాద్, కర్ణాటక రాష్ట్రాల నుంచి గుట్కాను అధికంగా సరఫరా చేస్తున్న అక్రమార్కులు, సరిహద్దు ప్రాంతాలైన బీదర్, ఔరంగాబాద్, బోధన్ తదితర ప్రాంతాలను గుట్కా స్థావరాలుగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల నుంచి బస్సులు, కారులు, ద్విచక్ర వాహనాల్లో పోలీసుల కంట పడకుండా మద్నూర్, జుక్కల్ వంటి చిన్న చిన్న గ్రామాల మీదుగా గుట్కాను తెలంగాణకు తరలిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల నుంచి కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, జిగిత్యాల జిల్లాలకు.., అట్నుంచి రాజధాని హైదరాబాద్‌కు గుట్కాను తరలిస్తున్నట్లు సమాచారం. ఎవ్వరికీ అనుమానం రాకుండా పోలీసుల కళ్ళుగప్పి నగరంలో వివిధ ప్రాంతాల్లో గల దుకాణాలకు హోల్ సేల్‌గా గుట్కా సరఫరా జరుగుతోంది. కోట్ల విలువ చేస్తున్న గుట్కా వ్యాపారంలో సగానికి సగం లాభాలే ఉండడం వల్ల నిషేధం విధించినా గానీ విక్రయాలు గుట్టుగా సాగుతున్నాయి.

# ప్రభుత్వ భూమిని కాపాడిన గండిపేట రెవెన్యూ అధికారులు

**- అక్రమంగా వెలిసిన బ్లూషీట్ల ప్రహారీ తొలగింపు**

**- అడ్డదారిలో తెచ్చుకున్న పాస్‌పుస్తకాలు రద్దు చేసిన అధికారులు**




ఈ స్థలం ప్రభుత్వానిదంటూ తెలిపే బోర్డును పాతిన రెవెన్యూ అధికారులు

**నార్సింగి, మే 29 ప్రభాతవార్త :**
పెరుగుతున్న భూముల విలువలను సొమ్ము చేసుకుందామని కొందరు కబ్జాదారులు ప్రభుత్వ భూములను చెరబడుతున్నారు. ప్రభుత్వంలోని అమాత్యుల అండతో జిల్లా రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని అప్పటి వరకు లేని పట్టా పాస్ పుస్తకాలు తమ పేర్లపై రాయించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు అనేకం జరిగాయని పత్రికలలో వస్తున్న వార్తలతో తేటతెల్లం అవుతుంది. ఇదే విధంగా గండిపేట మండలం గంధంగూడ గ్రామ సర్వే నెంబర్ 51.లో ఉన్న 9.ఎకరాల 36.గుంటల ప్రభుత్వ భూమిపై ఓ రాజకీయ నాయకుడి కన్ను పడింది. ఈ భూమిని ఎలాగైనా కబ్జా చేయాలని పతకం రచించారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న ఓ మంత్రి అండతో అధికారులపై ఒత్తిడి తీసుకు వచ్చి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించుకున్నాడు. వీటిని చూపించి సదరు స్థలం చుట్టూ బ్లూషీట్లతో ప్రహారీ నిర్మించాడు. అక్కడక్కడ షెడ్లు నిర్మించాడు. స్థానికులు కొందరు ఈ స్థలం ప్రభుత్వానిదని రెవెన్యూ ఉన్నతాధికారులకు విన్నవించారు. గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సైతం ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ స్థలంను సందర్శించారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదిగానే రికార్డులలో తేలింది. ఎలా ఈ స్థలంకు పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయి? ఎప్పటి నుంచి వచ్చాయి? అన్న విషయంపై ఆరా తీశారు. తప్పుడు మార్గంలో పట్టా పుస్తకాలు వచ్చాయని విచారణలో తేలింది. దీంతో ప్రసుత్త రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆ పాస్ పుస్తకాలను రద్దు చేసి, సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని, ఈ స్థలం ప్రభుత్వానిదని బోర్డు కూడా పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు రావడంతో గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి, పోలీసు బందోబస్తుతో బుధవారం సర్వే నెంబర్ 51.వద్దకు చేరుకున్నారు. కొందరు ఈ స్థలం తమదంటూ అడ్డురావడంతో పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించి వేశారు. జేసీబీతో మొత్తం బ్లూషీట్లు తొలగించి, ఇది సర్కారు భూమి అంటూ బోర్డులు పాతారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి, ప్రభుత్వానికే దక్కడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భావి తరాల ప్రజల అవసరాలకు ఈ స్థలం ఎంతగానో ఉపకరిస్తుందని అధికారులు తెలిపారు.

# రియల్టర్ మధు హత్యకేసులో రోజుకో మలుపు

**-విచారణలో పోలీసులకు కొత్తకొత్త విషయాలు**

**-క్యాసినో పేరుతో తీసుకువెళ్లి దారుణంగా హత్య చేశారా?**

**-ప్రేమ వ్యవహారం కారణమా?**

**అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు**

**కుత్బుల్లాపూర్, మే 28 ప్రభాతవార్త**
చింతల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి కుప్పల మధు హత్యోదంతంపై పోలీసుల విచారణలో కొత్తకొత్త విషయాలు బయటకు వస్తున్నట్లు తెలుస్తుంది. క్యాసినో ఆలవాటు మెండుగా ఉన్న కుప్పల మధు బలహీతనను పెట్టుబడిగా భావించిన చీకోటి రామ్ అనుచరులు అతనిని ఒక పథకంప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గకు తీసుకువెళ్లడంతో పాటు అక్కడ ఉద్దేశపూర్వకంగా పథకం ప్రకారం హత్యచేసినట్లు తెలుస్తుంది. క్యాసినో నిర్వాహకులు చీకోటి రామ్ అనుచరులు రేణుకాప్రసాద్, లిఖిత్ సిద్దార్థారెడ్డిలతో మధుకు కాసినో ఆటవద్దే పనిచయం ఏర్పడి స్నేహంగా మారింది. రేణుకాప్రసాద్ కాసినోలో పరిచయం అయి కొన్ని సందర్భాలలో పూజలు, ఇతర కార్యక్రమాలలో కుప్పల మధు ఇంటికి తరచూవస్తుండేవాడు. ఇదేతరుణంలో మధు చిన్న కూతురుతో ఏర్పడ్డ ప్రేమగా మారింది. ఈ ప్రస్థావన కాస్తా కుప్పలమధు ముందు పెట్టగా అందుకు ఆయన నిరాకరించడంతో పాటు తన పిల్లలకు వివాహ సంబంధాలు చూడటం ప్రారంభించారు. దీనిని తట్టుకోని రేణుకా ప్రసాద్ పథకం ప్రకారమే కుప్పాల మధును క్యాసినో ఆటకు అనిచెప్పి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు తీసుకువెళ్లారు. అక్కడ రియల్టర్ కుప్పాల మధు హత్యకు గురయ్యాడు. ఈ హత్య రేణుకాప్రసాద్ యే చేశాడా? స్నేహితుడైన లిఖిత్ సిద్దార్థారెడ్డి చేశాడా?అనేది ఇంకా తెలియాల్సివుందని భావిస్తున్నారు. అయితే కుప్పల మధు రియల్‌ఎస్టేట్స్ వ్యాపారంలో అనతికాలంలోనే సుమారు రూ.లు. 200కోట్ల వరకు ఆస్తులు సంపాదించడంతో కుప్పల మధును హత్యచేసేందుకు కుట్ర జరిగిందా?అనే కోణాలతో ఇటు జీడిమెట్ల పోలీసులు, అటు కర్ణాటక గుల్బర్గ పోలీసులు ముమ్మర దర్యాప్తులు చేపట్టారు. హంతకులు ఎవరైంది పోలీసుల విచారణలో బటబయలయ్యేందుకు ఎంతో సమయంటప్టకపోయిన వివిధ కోణాల్లో కుప్పల మధు హత్యకేసు వివిధ మలుపులు తిరుగుతుండటం ఆందోళనకుగురి చేస్తుంది.

# కంరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి..

**జీడిమెట్ల, మే 29, ప్రభాతవార్త**
ప్రమాదశాత్తు కరెంట్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూరారం విశ్వకర్మ కాలనీలో నివాసం ఉండే చంగల్వ శ్రీనివాస్ (44) తన ఇంట్లో పవర్ ఎక్స్‌టెన్షన్ బాక్స్ రిపేర్ చేస్తుండగా అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగలడంతో వెంటనే స్థానికుల సహాయంతో మల్లారెడ్డి హాస్పిటల్‌కు తరలించారు. డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు దృవీకరించారని పోలీసుల తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సూరారం పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అవినీతికి కేరాఫ్ కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయం

**-అధికారి అవినీతి లీలలు..ఇష్టారాజ్యంగా వసూళ్ళు..**

**వివేకానందనగర్ మే, 29ప్రభాతవార్త:**
కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయం అవినీతి, అక్రమ వసూళ్ళలో రికార్డు సృష్టిస్తోంది. ఇక్కడ ఓ కీలక అధికారి చెప్పినంత లంచం ఇస్తేనే ఈ కార్యాలయంలో పనులు జరుగుతాయి. ఆర్టీఏ కార్యాలయంలో రోజు రోజుకు అవినీతి పెరిగిపోతుంది.లైసెన్స్‌ల జారీ ప్రక్రియ మొదలుకుని వాహనాల ఫిట్‌నెస్, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు చేయించడం వరకూ ప్రతి పనికి ముడుపులు ముట్టచెప్పాల్సిందేనన్న విషయం బహిరం రహస్యమే. రవాణ కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్లు, ఆర్‌సిబుక్స్, వాహనాల యజమాన్య మార్పు, వాహన ఫిట్‌నెస్‌లు తదితర ఎన్నో రకాల పనులు జరుగుతుంటాయి. రవాణా కార్యాలయంలో తామే స్వయంగా పనులు చేసుకోవాలంటే నియమ నిబంధనలు పూర్తిచేయాలంటే చుక్కలు కనిపిస్తాయి. ఇక్కడ ఏ పని కావాలన్న మొదట దళారులను ఆశ్రయించాల్సిందే పొరపాటున ఎవరైనా నేరుగా అధికారి వద్దకు వెళ్తే ఆ పని అంతే సంగతి. దీంతో ఏజెంట్లను పట్టుకుని డబ్బులు ఇస్తే అన్ని పనులు పూర్తయి ఇంటి వద్దకే దృవీకరణ పత్రాలు వస్తాయి. దీనితో విద్యావంతులై ఉండి అన్ని నిబంధనలు తెలిసిన వారు కూడా త్వరగా పనులు పూర్తి కావాలనే ఉద్దేశంతో ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. వారు లెర్నింగ్ లైసెన్స్ మొదలుకుని యాజమాన్య మార్పు వరకు ప్రతి పనికి ధర నిర్ణయించి తీసుకుంటున్నారు. మామూళ్ళు ఇస్తే సరి లేకుంటే ముప్పు తిప్పలు తప్పవు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, లైసెన్స్ పొందాలంటే తెల్లారితే ఇక్కడ దర్శనమిచ్చేది దళారులే. లైసెన్స్ కోసం వచ్చినా, రిజిస్ట్రేషన్ కోసం వచ్చినా వారితో రేటు ఫిక్స్ చేసుకోవాల్సిందే. అటు వైపు అధికారులు కన్నెత్తి చూడరు. నిబంధనలు ఇక్కడ పట్టవు. రూల్స్ మాట్లాడితే పని జరుగకపోగా, చెప్పులరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగాల్సిందే. అధికారులను కలవకముందే బ్రోకర్లను కలిసి వారు నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సిందే ప్రభుత్వ ఫీజుతో పాటు అధికారుల ఫీజు, బ్రోకర్ల ఫీజు కలిపి ముందే చెల్లించాలి. ఇక్కడి అవినీతితో విసిగిపోయిన వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. కమిషనర్ కార్యాలయం ఉన్నతాధికారులు తమ కార్యాలయం పరిధిలో జరిగే పనులపై గట్టి నిఘా పెట్టి ప్రజలకు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత ఉంటుంది. ఆయా పనుల కోసం వారు దళారులను ఎవరన్నది వెతుక్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది పనుల కోసం వచ్చే వారి నుంచి డబ్బుల వసూళ్ళ కోసం అధికారి నుంచి మొదలుకుని కిందిస్థాయి సిబ్బంది ఒక్కొక్కరూ ఒక్క వసూల్ రాజాను ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. వాహనాలకు ఫిట్‌నెస్ చేయించాలంటే ఆర్టీఏ కార్యాలయానికి




ఆర్టీఏ కార్యాలయం

తీసుకువచ్చి మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్(ఎంవిఐ) సమక్షంలో చేయించాల్సి ఉన్నప్పటికీ ఈ కార్యాలయానికి వాహనాలు రాకపోయినా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను జారీచేస్తున్నారని తెలిసింది. దీన్ని బట్టి ఇక్కడ అవినీతి ఏ స్థాయిలో రాజ్యమేలుతుందో తెలుస్తుంది. ఇక్కడ అధికారులు నేరుగా డబ్బులు తీసుకోరు దళారులకు కోడ్ నెంబర్లు ఉంటాయి. ఫైల్‌పై ఆ కోడ్ ఉంటేనే ఆ ఫైల్ ముదుకు సాగుతుంది. డబ్బులు వసూలు చేసేది మొత్తం బాధ్యత దళారులదే.. ఏజెంట్లను కలిసి ఏ పనికి ఎన్ని డబ్బులో వారికి సమర్పించుకుంటే పనులు నిరాటకంగా జరిగిపోతాయి. వారి ద్వారా వెళితే త్వరగా పనులు పూర్తవుతుండడంతో ప్రజలంతా వారిని ఆశ్రయిస్తున్నారు. పైసలివ్వనిదే పనులు జరుగవు, ఫైల్ ముందుకు కదలదు. లేకుంటే ఏవేవో కొర్రీలు పెట్టి పనులు చేయకుండా పెండింగ్‌లో పెడుతారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏసీబీకి చిక్కకుండా మామూళ్ళను కూడా నేరుగా తీసుకోకుండా బ్రోకర్లతో వసూలు చేస్తారు. ఆర్టీఏ అధికారులు అమ్యామ్యాలకు అలవాటుపడి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. అనేక ప్రాంతాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగడానికి ఫిట్‌నెస్ లేని వాహనాలే కారణమనేది వాస్తవం. ఆర్టీఏ నిబంధనల ప్రకారం వాహనాలకు ప్రతి సంవత్సరం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే అమ్యామ్యాలకు అలవాటు పడిన అధికారులు విద్యాసంస్థలతోపాటు వివిధ వాహనాలకు ఫిట్‌నెస్ లేకపోయినా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫిట్‌నెస్ కొరకు వచ్చే వాహనాలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము కంటే ఓ అధికారికి అమ్యామ్యాల రూపంలో ముట్టచెప్పాల్సిన ముడుపులే అధికంగా ఉంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు చెల్లించినా అవినీతి అధికారులకు అమ్యామ్యాలు ముట్టనిదే అసలు పని జరుగదు. కమిషనర్ కార్యాలయం ఉన్నతాధికారులు దృష్టిసారించకపోవడంతో కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

### లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు

**సైఫాబాద్, మే 29 ప్రభాతవార్త:**
కార్మికుల హక్కులను హరించి, యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయరాదని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా పది కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, కార్మికులు గతంలో అమలు చేసిన 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 27 సార్లు దేశవ్యాప్తంగా సమ్మెలు చేసి పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతుంటే రాష్ట్ర ప్రభుత్వం 4 కోడ్‌లను అమలు చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటబుధవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. 4 లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.



కౌలంపేట పంచాయితీని తనిఖీ చేస్తున్న డిపిఓ సాయిబాబా

## పంచాయితీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిపిఓ

**కంది, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కౌలంపేట గ్రామ పంచాయితీని జిల్లా పంచాయితీ అధికారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని వైకుంఠధామం, నర్సరీ, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణలను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం నిర్వహణ సరిగ్గా లేదని, డంపింగ్ యార్డులోతడి పొడి చత్తను వేరు వేరుగా చేయడం లేదని పంచాయితీ కార్యదర్శి తార బాయిని డిపిఓ మందలించారు. విధి నిర్వాహనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, పనితీరును మార్చుకోవాలని పంచాయితీ కార్యదర్శికి డిపిఓ సూచించారు.

## కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్‌డిఎ పిడి



మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌డిఏ పిడి జ్యోతి

**చౌటకూరు, మే 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో నిర్వహిస్తున్న మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని డిఆర్‌డిఎ పిడి జ్యోతి బుదవారం పరిశీలించారు. కేంద్రంలో బట్టలు కుడుతున్న డ్వాక్రా మహిళలతో డిఆర్‌డిఎ పిడి మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఒక జత యూనిఫామ్ కుడితే ప్రభుత్వం అందిస్తున్న 50 రూపాయలు సరిపోవడం లేదని, మహిళా సభ్యులు డిఆర్‌డిఎ దృష్టికి తీసుకుపోగా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామనని అధికారిణి జ్యోతి హామి చేశారు. కార్యక్రమంలో డిపిఎం మల్లేశం, సీఏ సావిత్రి, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## కురుమ కులంకు గౌరవ దక్కింది

**పుల్కల్, మే 29, ప్రభాతవార్త:** కురుమ కులం రూపొందించిన గొంగడికి యూనిస్కో వారు గుర్తింపు ఇవ్వడం కురుమ కులానికి దక్కిన గౌరవం అని బిసి యువజన సంఘం మండల అధ్యక్షులు రవీందర్ కురుమ ఆనందం వ్యక్తం చేశారు. భారత దేశంలో 47 చేనేత వస్త్రాలలో కరుమ కులస్థులు తయారు చేసిన గొంగడికి యూనిస్కో గుర్తించడం ఆనందంగా ఉందని రవీందర్ పేర్కొన్నారు. గొండగి ఎండా కాలంలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా, వర్షాకాలంలో తడవకుండా ఉంటుందని గుర్తించిన యూనిస్కోకు రవీందర్ కురుమ కృతజ్ఞతలు తెలిపారు. తమ కులంలో మగ పిల్లవాడికి 11 లేదా 13 ఏండ్లు నిండగానే పుట్టు గొంగడి కార్యక్రమం నిర్వహించుకుంటామని గుర్తు చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పుల్కల్, మే 29, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టు నుంచి మంజీరా బ్యారేజీకి తాగునీటి కొరకు ఉదయం 7గంటలకు 0.30 టిఎంసి నీటిని జెన్‌కో నుంచి విడుదల చేశామని, అందుకు మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సింగూరు ప్రాజెక్టు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. పశువులు, గొర్రెలు, మేకల కాపరులు, చేపల వేటకు వెళ్లే వారు నదిలోకి పోకుండా ఉండాలని సూచించారు.

## విత్తనాల కొనుగోలుల జాగ్రత్తలు అవసరం



ఏస్గిలో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

**నాగల్‌గిద్ద, మే 29, ప్రభాతవార్త:** రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి సావిత్రి తెలిపారు. మండల పరిధిలోని ఏస్గి గ్రామంలో విత్తనాల కొనుగోలు సందర్భంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొన్న సందర్భంగా డీలర్ నుంచి రశీధులు అందుకోవాలని, పంట దిగుబడి వచ్చే వరకు రశీదును తమ వద్ద అంటిపెట్టుకోవాలని సూచించారు. లూజ్ ప్యాకెట్లలో విత్తనాలు కొనవద్దని సూచించారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**కొండపాక, మే 29, ప్రభాతవార్త** రోడ్డు దాటుతుండగా సైకిల్‌ను బస్సు ఢీకొని ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుకునూర్‌పల్లి ఎస్సై శ్రీనివాస్, గామస్తులు తెలిపిన వివరాలు. మేదినిపూర్ గ్రామానికి చెందిన కిష్టాపూరం నర్సయ్య(65) తన సైకిల్ పై మీ సేవ కేంద్రంలోకి వెళ్ళుటకు రోడ్డు దాటుతుండగా సిద్దిపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు టిఎస్ 36-టి7411 నెంబరు గలది. సైకిల్‌ను ఢీకొట్టడంతో నర్సయ్య బస్సు కడుపుపై నుండి పోవడంతో కడుపులోని అవయవాలు బయట పడి, తీవ్ర గాయాలు కాగా అతనిని చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకొనే లోపుగానే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య అక్కవ ఉన్నారు. మృతుని కొడుకు గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

## గురుకులాల్లో ప్రవేశాలు.. సద్వినియోగం చేసుకోండి

### -మెదక్ డీసీవో శశికళ

**మెదక్ మున్సి పాలిటీ, మే29 ప్రభాతవార్త:** సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెదక్ జిల్లా డీసీవో శశికళ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్.ఏసీ.ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వరి కొయ్యలను తగలబెడితే కాలుష్య సమస్యలు

**నారాయణఖేడ్ టౌన్, మే 29, ప్రభాతవార్త:** రైతులు వరి పంట తీసుకున్నాక కొయ్యలను తగలబెడితే కాలుష్య సమస్యలు నెలకొంటాయని, నేల స్వభావం, భౌతిక స్థితి మారిపోతుందని ఏడిఏ నూతన కుమార్ తెలిపారు. బుధవారం నారాయణఖేడ్‌లో ఏర్పా టు చేసిన విలేఖరుల సమావేశంలో నూతన కుమార్ మాట్లాడుతూ వరి కొయ్యలను తగలబెట్టడం మూలంగా నేలపై ఉన్న జీవరాశులు చనిపోతాయని, దీంతో భూమిలో నీటిని నిల్వ చేసే సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. సకలంలో వర్షాలు పడక పంట దిగుబడి తగ్గుతుందన్నారు. వరి కొయ్యలను తగలబెట్టాల్సి వస్తే భూమిలో సింగిల్ ఫాస్పెట్ వేసి నీళ్ల పెట్టి రోటోవేటర్ తోని కలియ దున్నడం వలన సేంద్రీయ కర్బనం పెరిగి భూమికి బలం చేకూరుతుందన్నారు. భూమిలో సేంద్రీయ కరణం తక్కువ అవ్వడం జరిగిందని, సేంద్రీయ కర్బనం పంచాలంటే వరి కొయ్యలను అదే భూమిలో కలియ దున్నాలని, ఫలింగా కాలుష్య సమస్య లేకుండా పోయి సేంద్రీయ కర్బణం పెరిగి, భూమిలో సారం పెరిగి పంట దిగుబడి అధికంగా పొందవచ్చని సూచించారు.

# 31 వరకు యోగాసన జడ్జెస్ ట్రైనింగ్

## -టీవైఎస్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు జి. శ్రీధర్‌రావు

**గుమ్మడిదల, మే29 ప్రభాతవార్త:** తెలంగాణ యోగసన స్పోర్ట్స్ అసోసియయేషన్ ఆధ్వర్యంలో 4వ రాష్ట్ర స్థాయి యోగాసన జడ్జెస్ ట్రైనింగ్ అన్నారం ప్రకృతి నివాస్‌లో ఈ నెల 28 తేదీన ప్రారంభమై 31వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీవైఎస్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు జి. శ్రీధర్‌రావు మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణం గురించి మనమంతా ఒక్కటై కృషి చేయాలని, అది యోగ మార్గ వ్యాప్తి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్ తరాల భద్రత కోసం స్వామి రాందేవ్ బాబా చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన హిందూస్తాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ పూర్వ ఇండిపెండెంట్ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ మాల్లారెడ్డి మాట్లాడుతూ యోగ ద్వారానే ప్రజలకు సరైన జీవనం అలవడుతుందన్నారు. అందుకు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి అన్ని దేశాల్లో గత తొమ్మిదేళ్లుగా విశేష స్పందన లభించిందన్నారు. నేటి సమజాంలో దినదినం పెరుగతూ ప్రమాద ఘంటికలు మోగిస్తు న్నాయని, వీటికి సమాధానం యోగ మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారాలన్నారు. టీవైఎస్ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ యోగాసన్ భారత్ గత నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా యోగాసన ఒక క్రీడగా గుర్తింపు పొందిందని, కేంద్ర ప్రభుత్వం సీగ్రేడ్ మినిస్టీరియల్ పోస్టుల్లో యోగాసన నేషనల్ మోడలిస్ట్‌లకు రిజర్వేషన్ కూడా వర్తిస్తుందంటూ, ఆరోగ్యంతో పాటు అదనం అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. యోగాసనను అత్యుత్తమ క్రీడగా గుర్తింపు తేవడం కోసమే నేటి జడ్జెస్ గ్రైనింగ్ ఇస్తున్నామన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు వివిధ అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇదేవిధంగా కొచ్చేస్ ట్రైనింగ్, యోగాసన ప్లేయర్ ట్రైనింగ్ కూడా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీవైఎస్ఆర్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీస్ రాంరెడ్డి, తోట సతీష్ కుమార్, గోపాలకృష్ణ, రాజారెడ్డి, సరెడ్డిగారి భిక్షపతిరెడ్డి, మధుగౌడ్‌తో పాటు శ్రీను, సంతోష్, స ంగీత, స్రుజన్, అనిల్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లుగా దాదాపు 65 మంది రాష్ట్రంలోని వివిధ జిల్లా నుండి జడ్జెస్ ట్రైనింగ్‌లో పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న టీవైఎస్ఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రావు

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



చేర్యాలలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీలు చేస్తున్న పోలీసులు



చిన్న ముబారక్‌పూర్‌లో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న ఏఓ శశాంక్



ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలను పరిశీలిస్తున్న ఎస్ఐ శంకర్, వ్యవసాయ శాఖ అధికారి రాజేష్

**కంగ్టి, మే 29 ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫర్టిలైజరు డీలర్లు సకాలంలో విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ ఏడీఏ కె. నూతన్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కంగ్టిలోని ఫర్టిలైజర్ దుకాణాల్లోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఫర్టిలైజర్ విషయంలో ఇబ్బందుతు లేకుండా చూసుకోవాలని అన్నారు. అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

### చేర్యాలలో..

**చేర్యాల,మే29, ప్రభాతవార్త** నకిలీ విత్తనాలు,క్రిమిసంహారక మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని చేర్యాల సిఐ ఎల్.శ్రీను తెలిపారు.బుధవారం సిఐ శ్రీను, చేర్యాల ఎస్సై దామోదర్,మద్దూరు ఎస్సై అహ్మద్ అలీతో పాటు వ్యవసాయ అధికారులతో కలిసి చేర్యాల, మద్దూరు మండలాల్లోని ఎరువుల దుకాణాలల్లో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కాలం చెల్లిన ఎరువులు,విత్తనాలు అమ్మితే కఠిన చర యలు తీసుకుంటామన్నారు.ఏస్టాక్ వచ్చిన బిల్లుతో పాటు సీలు తప్పని సరిగా ఉండా లని,స్టాక్ రిజిస్టర్,స్టాక్‌బోర్డును తప్పక ఏర్పాటు చేయాలని దుకాణాదారులకు తెలిపారు.రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని ఎరువులు కొనుగోలు చేసినప్పుడు దుకాణా దారుని నుండి తప్పని సరిగా బిల్లును తీసుకో వాలన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మె ద్దని హెచ్చరించారు. అలాగే లూజు విత్తనాలు చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసా య అధికారి ఏడిఏ రాధిక, చేర్యాల ఏవో అఫ్రోజ్ ఉన్నారు.

### సిర్గాపూర్‌లో..

**సిర్గాపూర్, మే 29, ప్రభాతవార్త:** విత్తనాలు కొనేముందు రైతులు తగు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఉందన, నకిలీ విత్తనలు కొని మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి శశాంక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నముబారక్‌పూర్,వాసర్ గ్రామాల్లో రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయి పంటల సాగుకు విత్తనాల కొనేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వంచే అనుమతి పొందిన దుకాణాల్లోనే రైతులు విత్తనాలు కొను గోలు చేయాలని, విత్తనాలు, మందులు, ఎరువు లు కొన్నప్పుడు రశీదు అందుకుని పంట దిగుబడి వచ్చే వరకు రశీదును విధిగా తమ వద్ద అంటిపె ట్టుకోవా లన్నారు. మార్కెట్‌లో తక్కువ ధరకు వితనలాలు కొని మోసపోవద్దని సూచించారు. ఆయా కార్యక్రమా ల్లో ఏఈఓలు శివ, శ్వేత, రైతులు పాల్గొన్నారు.



రాయపోల్‌లో ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న దృశ్యం

### పెద్దశంకరంపేటలో..

**పెద్దశంకరంపేట, మే29 ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకొవంతో పాటు లైసెన్స్‌ను రద్దు చేసి షాప్‌ను సీజ్ చేస్తామని పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ అన్నా రు. బుధవారం వ్యవసాయ శాఖ అధికారి రాజేష్‌తో కలిసి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపు లైసెన్స్ వివరాలతో పాటు వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు విధిగా బిల్లు కూడా తీసుకోవాలని సూచించారు. రైతు లు విత్తనాలు, ఎరువులు కొనేముందు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకో వాలన్నారు.

### రాయపోల్‌లో..

రాయపోల్ మే29 ప్రభాతవార్త రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఏడిఏ బాబునాయక్ అన్నారు.బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విత్తనాలు,ఎరువులకు సంబంధిం చిన పలు రిజిస్టర్లనుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు లైసన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలుచేయాలని, అదే విధంగా విత్తనాలకు,ఎరువులకు సంబంధించిన రసీదులను పంట పూర్తి అయ్యే వరకు భద్రపరుచు కోవాలనిరైతులకు సూచించారు. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు, ఎరువులు అమ్మితే తీసుకోవద్దని, వ్యవసాయ అధికారులకు సమాచారం అందజేయాలని రైతులకు సూచించారు.డీలర్లు దుకాణాల ఎదుట ధరల పట్టికలను ఎప్పటికప్పుడు ఏర్పాటుచేయాలని అన్నారు. లూజ్ విత్తనాలు నిల్వ ఉంచిన, నకిలీ విత్తనాలు అమ్మినా డీలర్లపై చట్టపర మైన చర్యలు తీసుకుం టామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రేమ్ దీప్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై టిపిటిఎఫ్ పోరాటం



టిపిటిఎఫ్ జెండాను అవిష్కరిస్తున్న దృశ్యం



టీపీటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సంగయ్య

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుతిరెడ్డి, ఎస్. కనకయ్య, పొన్నమల్ల రాములు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టిపిటిఎఫ్ కార్యాలయంలో బుధవారం టిపిటిఎఫ్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను అవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిపిటిఎఫ్ నిరంతరం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు అసమానతలకు, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. టిపిటిఎఫ్ ఉద్యమాలకు తల్లి లాంటిదని.. అనేక త్యాగాలకు నిలబడి ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో సర్వీస్ సర్వన్స్ నియమించడంతో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు పద్మయ్య, జమీర్‌మోహియుద్దీన్, జానకీరాములు, విష్ణువర్ధన్, సత్యనారాయణ, తిరుపతి, జనార్ధన్‌రెడ్డి, శివాజి, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కనకయ్య, మహేందర్, రాములు, లింగారెడ్డి, చంద్రశేఖర్, హరికృష్ణ, శ్రీకాంత్, భూపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కనకయ్య, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ మున్సిపాలిటీలో..

మెదక్ మున్సి పాలిటీ, మే29 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని ఉపాధ్యాయ భవన్‌లో బుధవారం తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీపీటీఎఫ్ మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సంగయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి టీపీటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తూ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, మూ తపడిన పాఠశాలలను తెరిపించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను టీఆర్‌టీ ద్వారా వెంటనే భర్తీ చేయాలన్నారు. ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ల ప్రమోషన్లుకు సంబంధించి సర్వీస్ రూల్స్ రూపొందించాలని, 317 జీవోను సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో సర్వీస్ పర్సన్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి రామకిషన్, రాష్ట్ర కౌన్సిలర్లు హీరాలాల్, సంగీత, జిల్లా బాధ్యులు ఎండి. నజీరుద్దీన్, కొమ్మ శ్రీనివాస్, రాజయ్య, భాగ్యలక్ష్మీ, దేవిసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు యాదగిరి, సురేష్, విద్యాసాగర్, శ్రీనివాస్, నాగభూషణం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సీతారాములు, చంద్రయ్య, నర్సింలు, మెదక్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేందర్, నాగరాజులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళన పురస్కారం అందుకున్న వెంకట్

**కొమురవెల్లి, మే 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత ఉపన్యాసకులు బి.వెం కట్ అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళన పురస్కారమును అందుకున్నారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజికి సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక అధ్వర్యంలో ఏలూరులోని వైఎంహెచ్ ఉ పురపాలక సంఘం శ్రీ కానాల గురుమూర్తి కళా వేదికలో పద్యకవులకు పట్టాభిషేకం 134వ అంతర్జాతీయ శతాధిక పద్యకవుల సమ్మేళనం, సీసపద్యం వైభవం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ చైర్మన్ డా॥కత్తిమండ ప్రతాప్, సమన్వయకర్త రమాపతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టెం లలిత, పద్యకవి చింతాడ నరసింహమూర్తి, దాసరి ఉషారాణి చేతుల మీదుగా అంతరాతీయ శతాధిక పద్యకవుల సమ్మేళనంలో పురస్కారం అందుకున్నారు. సర్టకంకణం, పూలమాల, ప్రశంసాపత్రం, శాలువా, జ్ఞాపిక, సీసపద్య వైభవములను స్వీకరించారు. గ్రామ మాజీ సర్పంచ్‌లు రమణారెడ్డి, విజేందర్, గంగమ్మ, కిష్టయ్య, అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీనాథ్, కిష్టారెడ్డి, గోపాలాచార్యులు, వెంకటరమణలు వెంకట్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి

**జగదేవ్‌పూర్, మే 29 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో స్మశానవాటిక, డంపింగ్ యార్డుకు సంబంధించిన కొంత స్థలాన్ని గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించారని, అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మునిగడప గ్రామంలో దాదాపు పది సంవత్సరాల క్రితం స్మశాన వాటికను నిర్మించారని, అది మునిగడప రెవెన్యూ పరిధిలో ఉండగా గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్‌రెడ్డి స్మశాన వాటిక పక్కన ఉన్న స్థలం కొనుగోలు చేసి దానితో పాటు స్మశాన వాటికకు సంబంధించిన స్థలాన్ని, డంపింగ్ యార్డుకు సంబంధించిన స్థలాన్ని కబ్జా చేశారని తెలిపారు. ఈ విషయంపై జగదేవ్‌పూర్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. తహసీల్దార్ స్మశాన వాటిక స్థలం కబ్జా చేసిన విషయంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు కురాడపు దాసు, బాల్‌లింగం, క్రీలసాగర్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కౌన్సిలర్

**నర్సాపూర్ మే, 29. ప్రభాతవార్త** : నర్సాపూర్ మున్సిపల్ పరిధలోని 10 వ వార్డు శ్రీరాం నగర్ కాలనీలో బుదవారం కౌన్సిలర్ వనముల బుచ్చేష్‌యావవ్ చేతుల మీదుగా సిసి రోడ్ల పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి సిసి రోడ్ల పనులను ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంనగర్ కాలనీలో సుమారు 11 లక్షల నిధులతో సిసి నోడ్ల నిర్మాణాలు చేపడుతన్నామని అదేవిదంగా 21 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వార్డు అధికారి ఉదయ్‌కుమార్,కృష్ణ, శివ లతో పాటు కాలనీ వాసులు వెంకట్రావ్,మిర్యాల బిక్షపతి, కుమ్మరి బాలరాజు, కృష్ణ, విజయ, పూసల కుమార్,బాస్కర్, టైలర్ రాజు,కళ్యాణీ కాలనీ వాసులు తదితరులుపాల్గొన్నారు.

## జక్కపల్లి మోడల్ స్కూల్‌కు 13 మంది విధ్యార్థులు ఎంపిక

**నర్సాపూర్ మే, 29. ప్రభాతవార్త :** నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్‌కు ఇదే మండలం చిప్పల్‌తుర్తి పాఠశాల నుండి 13 మంది విధ్యార్థులు ఎంపికయ్యారు. ఈమేరకు జక్కపల్లి మోడల్ స్కూల్ 6 వతరగతిలో ప్రవేశాలకు ఎప్రిల్ నెలలో జరిగిన ప్రవేశ పరీక్షల ఫలితాల్లో నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామ ఎంపి యుపిఎస్ పాఠశాలకు చెందిన 13 మంది విధ్యార్థులు ఎంపికయ్యారు. ఈ 13 మంది లో 4 గురు విధ్యార్థులు 10 లోపు ర్యాంక్‌లు సాధించగా జె.ప్రత్యూష 2 వ వ ర్యాంక్, సుమేరా షారియా 3 వ ర్యాంక్, అలీ అక్బర్ 6 వ ర్యాంక్, కార్తీక్ 8 వ ర్యాంక్ లను సాధించారని ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారు. గడిచిన 6 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఈపాఠశాల నుండి 8 నుండి 10 మంది విధ్యార్థులు ఎంపికవుతున్నారని తెలిపారు. కాగా ఈసంవత్సరం ఒకే పాఠశాల నుండి 13 బంది విధ్యార్థులు ఎంపిక కావడం విశేషమన్నారు. ఈ విధ్యార్థులు విజయం సాధించి జక్కపల్లి మోడల్ స్కూల్‌కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాద్యాయులు రవికుమార్, ఉపాద్యాయులు మోహన్‌రావు, జ్యోతి,గ్రామ పెద్దలు, విధ్యార్థుల తల్లిదండ్రులు ,యువజన సంఘాల సభ్యులు అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

### -టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, మే299 ప్రభాతవార్త:** జూన్ 2వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కవి అందెశ్రీని ఆహ్వానించడం దళితులకు గర్వించదగ్గ విషయమని, టీఎమ్మార్పీఎస్ తరపు హర్షం వ్యక్తం చేస్తున్నామని టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన కొల్చారంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో మాదిగల పాత్ర కీలకమైందని అన్నారు. రాష్ట్ర సాధనలో అమరులైన పోలీస్ కిష్టయ్య, శ్రీకాంత్‌చారి, యాదగిరి లాంటి అమరుల కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమంలో కేసుల పాలైన వారిని గుర్తించి 200 గజాల ఇంటి స్థలం, 5 ఎకరాల భూమి, నెలకు 5 వేల రూపాయల పింఛన్ అందజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో ఉద్యమకారుల వివరాలు అడిగినందుకు అభినందిస్తున్నామని, కావున ఉద్యమకారులను గుర్తించి వారిని ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.

## పరీక్షలను పరిశీలించిన ప్రొఫెసర్ రాములు

**సంగారెడ్డి టౌన్, మే 29, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా ప్రభుత్వం కళాశాలలో కొనసాగుతున్న రెండవ, నాల్గవ సెమిస్టర్ వార్షిక పరీక్షల నిర్వాహణను ఉస్మానియ విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ రాములు బుధవారం పరిశీలించారు. కళాశాలలో పరీక్షల నిర్వహణ తీరు బేష్‌గా ఉందని రాములు కొనియాడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. రాములు ప్రతి పరీక్ష గదిని సందర్శించి పరీక్షల నిర్వాహణ తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్లు ప్రిన్సిపల్ వివరించారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించడానికి ఉస్మానియ విశ్వవిద్యాలయంనుంచి ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకున్నట్లు ప్రొఫోసర్ రాములు పేర్కన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశం, కళాశాల అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్‌లు డాక్టర్ మిథున్ రాథోడ్, డాక్టర్ వాణి, అకాడమిక్ కో-ఆర్డినేటర డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

### -ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తా : ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి




రక్తదానం చేసిన దాతలకు ధృవపత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, మే 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాయిపల్లిలో ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిషన భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను సైతం ఎన్‌సిసి క్యాడెట్ అని గుర్తు చేశారు. ఆర్మీ శిబిరానికి అమ్మాయలు రావడం అభినందనీయమన్నారు. తనకు అందే జీతం నుంచి 25వేల రూపాయలను అందచేస్తున్నట్లు పేర్కొని, ప్రభుత్వంచే సహకారం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఆరోగ్య శిబిరానికి అయ్యే ఖర్చులో సగం ఫౌండేషన్ వారు భరిస్తే మిగతా సగం తన స్నేహితులు, ప్రభుత్వంతో మాట్లాడి సమకూర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రామచందర్, ఎంపిటిసి సభ్యులు దొండిరావు, కో-ఆప్షన్ సభ్యులు సలీం, కారముంగి మాజీ సరపంచ్ గుండేరావు పాటిల్, జ్ఞానేశ్వర్ పాటిల్ క్యాంప్ నిర్వాహకులు జెసిఓ జగదీష్ సింగ్, క్యాంప్ మేనేజర్ జహంగీర్, అసద్, జమీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిటిఎఫ్ అవిర్భావ దినోత్సవం

**జహీరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (టిటిటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం పట్టణం టిపిటిఎఫ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎఆర్‌సి భవనంలో జండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై నిరంతరంగా పోరాటం చేస్తున్న సంఘంగా, అందరికి ఉచిత నాణ్యమైన విద్యను ఇవ్వాలని, నాణ్యమైన వైద్యం అందించాలని అప్పుడే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్‌సి కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల తరపున సైతం అనేక పోరాటాలు చేసిన టిపిటిఎఫ్ ఎక్కడ అవినీతి జరిగినా అక్కడ పోరాటానికి ముందు స్పందించి ప్రజలను అనునిత్యం జాగృతం చేస్తూ ప్రభుత్వాలను ప్రశ్నించే తత్వం వైపు నడిపిస్తూ వారి సమస్యల సాధనకు పోరాటం చేస్తోందని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, బిచ్చయ్య, రాష్ట్ర నాయకులు నాగేశ్వర్‌రావు, రాంచందర్ భీంవంశీ, జీవన్‌రావు, జిల్లా నాయకులు రాంతీర్థ్ నర్సిములు, జి అనంత్‌రావు, నేరేడి నర్సిములు, న్యాల్‌కల్ ఘురాసంగం, మొగుడంపల్లి, రాయికోడ్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమృత్, నాగన్న, చంద్రశేఖర్, శ్రీనివాస్, జగదీశ్వర్, పాండు, నారాయణ, సురేష్ బాబు, వెంకన్న, శివరత్నం, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల పంచాయితీని సందర్శించిన జిల్లా పంచాయితీ అధికారి

**గుమ్మడిదల, మే29 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్ర గ్రామ పంచాయితీని బుధవారం జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక కార్యదర్శి రాములను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయితీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు క్రీడా వనం, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనం, నర్సరీలు, దంపుయార్డు, వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనం, నర్సరీల పనితీరును పరిశీలించి ప్రశంసించారు. అదేవిధంగా క్రీడా మైదానం, డంపింగ్ యార్డుల, స్మశాన వాటికలను పరిశీలిస్తూ మౌలిక వసతులను గ్రామ పంచాయితీ తరపున కల్పించాలని, పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు తడి, పొడి చెత్తను వేరుచేసి ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీవో దయాకర్‌రావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాములు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన జిల్లా విద్యాధికారి రాధాకిషన్

**కొల్చారం, మే299 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీలకంఠంలు బుధవారం మండల పరిధిలోని కొంగోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాయిని జలాల్‌పూర్ ప్రాథమిక పాఠశాల, పోతిరెడ్డిపల్లి తండా ప్రాథమిక పాఠశాల, పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల, అంసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వసురాం తండా ప్రాథమిక పాఠశాల, కొల్చారం ఉర్దూ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి చేయాలని, మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు, వీవోలు పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రశేఖర్, తిరుమల్‌రెడ్డి, అనిల్, నసీరుద్దీన్, ఆర్‌పీ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.